
లాజికల్ డయాగ్రమ్స్-4

తార్కిక చిత్ర పటాలకు సంబంధించి ప్రశ్నలు గ్రూప్ 2లోనే కాకుండా, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో కూడా అడుగుతున్నారు. తార్కిక పటం ఇచ్చి దాని కింద రెండు లేదా మూడు ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

ఒక చిత్రపటంలో త్రిభుజం, చతురస్రం, దీర్ఘ చతురస్రం, వృత్తం మొదలైన వాటిలో ఏవైనా మూడు గానీ, నాలుగు గానీ అంశాలు ఇస్తారు. ఒక్కో అంశం ఒక్కో కుటుంబాన్ని తెలియజేస్తుంది. ఈ చిత్రం లోపల అంకెలు గానీ ఆల్ఫాబెట్స్ గానీ ఇస్తారు. అభ్యర్థి ముందుగా ఆ చిత్రపటాన్ని సమగ్రంగా పరిశీలించి కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను గుర్తించాలి.

కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం

I. కింది చిత్రంలో వృత్తం మహిళలను, త్రిభుజం పట్టభద్రుల (Graduates)ను, చతురస్రం ఉద్యోగులను గురించి తెలుపుతుంది. మీరు ముందుగా ఈ పటాన్ని పరిశీలించి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.



1. పట్టభద్రులు కాని మహిళా ఉద్యోగులు ఎవరు?

సమాధానం: ఈ ప్రశ్నను చివరి నుంచి సాధించుకుంటూ వస్తే.. ఉద్యోగులు అంటే చతురస్రంలో ఉన్నవారు కాబట్టి "b, c, d, e" ఉద్యోగులు అవుతారు. వీరిలో మహిళా ఉద్యోగులను గుర్తించాలి. వృత్తం మహిళలను సూచిస్తుంది. కాబట్టి "b, c, d, e"లలో ఏవి వృత్తంలో ఉన్నాయో చూడాలి. "b, c, d, e"లలో b, cలు మాత్రమే వృత్తంలో ఉన్నాయి. కాబట్టి b, cలు ''మహిళా ఉద్యోగులు'' అనే విషయం తెలుస్తుంది. ప్రశ్నలో ''పట్టభద్రులు కాని మహిళా ఉద్యోగులు'' అన్నారు. త్రిభుజం పట్టభద్రులను సూచిస్తుంది. ''పట్టభద్రులు కాని'' అన్నారు కాబట్టి b, cలలో ఏది త్రిభుజంలో లేదో గుర్తించాలి. b, cలలో 'b' త్రిభుజంలో లేదు కాబట్టి సమాధానం 'b' అవుతుంది.

∴ పట్టభద్రులు కాని మహిళా ఉద్యోగులు 'b' అవుతారు.

2. పట్టభద్రులైన మహిళా ఉద్యోగులు ఎవరు?

సమాధానం:

పట్టభద్రులై ఉండాలి

మహిళలై ఉండాలి

ఉద్యోగులై ఉండాలి

అంటే త్రిభుజం, వృత్తం, చతురస్రంలో ఉన్న మూడింటిలో ఉన్న అక్షరం చూడాలి. 'c' త్రిభుజంలో, వృత్తంలో, చతురస్రంలో ఉంది.


కాబట్టి పట్టభద్రులైన మహిళా ఉద్యోగులు 'c' అవుతారు.

3. మహిళలు కాని పట్టభద్రులైన ఉద్యోగులు ఎవరు?

సమాధానం: మహిళలు కాకూడదు అన్నారు కాబట్టి వృత్తంలో ఉండకూడదు. పట్టభద్రులైన ఉద్యోగులు అన్నారు కాబట్టి త్రిభుజంలో, చతురస్రంలో ఉండాలి.

త్రిభుజం, చతురస్రంలో ఉండి, వృత్తంలో లేని అక్షరం 'e'. కాబట్టి మహిళలు కాని పట్టభద్రులైన ఉద్యోగులు 'e' అవుతారు.

II. కింది చిత్రంలో త్రిభుజం పొడవైనవారిని, చతురస్రం అక్షరాస్యులను, వృత్తం జర్నలిస్టులను, దీర్ఘచతురస్రం మహిళలను సూచిస్తుంది. ముందుగా కింది చిత్రాన్ని పరిశీలించి, దాని కింద ఉన్న ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.



4. కింద ఇచ్చిన నాలుగు వాక్యాల్లో ఏది సరైంది?

ఎ) మహిళలందరూ పొడవైనవారు

బి) పొడవైన వారందరూ అక్షరాస్యులు

సి) అక్షరాస్యులందరూ జర్నలిస్టులు

డి) జర్నలిస్టులందరూ అక్షరాస్యులు

సమాధానం: 'ఎ' సరైంది కాదు. ఎందుకంటే మహిళలను దీర్ఘచతురస్రం సూచిస్తుంది. పొడవైన వారిని త్రిభుజం సూచిస్తుంది. ఒకవేళ త్రిభుజం దీర్ఘచతురస్రం లోపల ఉన్నట్లైతే మహిళలందరూ పొడవైనవారు అనేది సరైన వాక్యం అయ్యేది. కానీ ఆ విధంగా లేదు.


'బి' సరైంది కాదు. ఎందుకంటే పొడవైన వారిని త్రిభుజం సూచిస్తుంది. అక్షరాస్యులను చతురస్రం సూచిస్తుంది. ఒకవేళ త్రిభుజం చతురస్రం లోపల ఉన్నట్లైతే పొడవైన వారం దరూ అక్షరాస్యులు అనేది సరైన వాక్యం అయ్యేది. కానీ ఆ విధంగా లేదు గనుక ఇది సమాధానం కాదు.

'సి' సరైంది కాదు. ఎందుకంటే అక్షరాస్యులను చతురస్రం సూచిస్తుంది. జర్నలిస్టులను వృత్తం

సూచిస్తుంది. ఒకవేళ చతురస్రం వృత్తం లోపల ఉన్నట్లైతే అక్షరాస్యులందరూ జర్నలి స్టులు అనే వాక్యం సరి అయ్యేది. కానీ ఆ విధంగా లేదు.

'డి' సరైన వాక్యం అవుతుంది. ఎందుకంటే జర్నలిస్టులను సూచిస్తున్న వృత్తం, అక్షరాస్యు లను సూచిస్తున్న చతురస్రం లోపల ఉంది. కాబట్టి జర్నలిస్టులందరూ అక్షరాస్యులు అనే వాక్యం సరైన వాక్యం అవుతుంది.

కాబట్టి సమాధానం 'డి'.



5. జర్నలిస్టులు కాని పొడవైన మహిళా అక్షరా స్యులు ఎవరు?

సమాధానం: జర్నలిస్టులు కాకూడదు అంటే వృత్తం లోపల ఉండకూడదు. పొడవైన మహిళా అక్షరాస్యులు అంటే త్రిభుజంలో, దీర్ఘచతురస్రంలో, చతురస్రంలో ఉండాలి.

వృత్తంలో లేకుండా, త్రిభుజం, దీర్ఘచతు రస్రం, చతురస్రంలో ఉన్న అక్షరం 'i'.

∴ జర్నలిస్టు కాని పొడవైన మహిళా అక్షరాస్యులను 'i' సూచిస్తుంది.

6. పొడవైన మహిళా నిరక్షరాస్యులు ఎవరు?

సమాధానం: నిరక్షరాస్యులు అన్నారు కాబట్టి చతురస్రం లోపల ఉండకూడదు. పొడవైన మహిళ అన్నారు కాబట్టి త్రిభుజం, దీర్ఘచతు రస్రం లోపల ఉండాలి.

చతురస్రంలో లేకుండా త్రిభుజం, దీర్ఘచతుర స్రంలో ఉన్న అక్షరం 'h'.

∴ పొడవైన మహిళా నిరక్షరాస్యులను 'h' సూచిస్తుంది.

III. కింది చిత్రంలో వృత్తం రచయితలను, దీర్ఘచతురస్రం ఆటగాళ్ళను, త్రిభుజం డాక్టర్లను సూచిస్తుంది. మీరు ముందుగా ఆ చిత్రాన్ని పరిశీలించి, ఆపై దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

7. రచయితలు, ఆటగాళ్ళు అయితే డాక్టర్లు ఎవరు?

సమాధానం: రచయితలు, ఆటగాళ్ళు అయితే డాక్టర్లు అంటే వృత్తంలో, దీర్ఘ చతురస్రంలో త్రిభుజంలో ఉండాలి. ఈ మూడింటిలో ఉన్న నంబరు ''3''.

∴ రచయితలు, ఆటగాళ్ళు అయితే డాక్టర్లను ''3'' సూచిస్తుంది.

8. ఆటగాళ్ళు కాని రచయితలైన డాక్టర్లు ఎవరు?

సమాధానం: ఆటగాళ్ళు కాకూడదు అన్నారు. అంటే దీర్ఘచతురస్రం లోపల ఉండకూడదు. రచయితలైన డాక్టర్లు అంటే వృత్తంలో, త్రిభుజంలో ఉండాలి.

దీర్ఘచతురస్రంలో లేకుండా వృత్తంలో, త్రిభుజంలో ఉన్న అంకె ''6''.

∴ ఆటగాళ్ళు కాని రచయితలైన డాక్టర్లను ''6'' సూచిస్తుంది.

9. '1' దేనిని సూచిస్తుంది?

సమాధానం:

'1' వృత్తంలో లేదు కాబట్టి రచయితలు కారు.

'1' త్రిభుజంలో లేదు కాబట్టి డాక్టర్లు కారు.

'1' దీర్ఘచతురస్రంలో ఉంది కాబట్టి ఆటగాళ్ళు అయి ఉంటారు.

∴ '1' అనేది రచయితలు కాని, డాక్టర్లు కాని ఆటగాళ్ళను సూచిస్తుంది.

10. 4 దేనిని సూచిస్తుంది?

సమాధానం:

4 వృత్తంలో లేదు కాబట్టి రచయితలు కారు.

4 త్రిభుజంలో, దీర్ఘచతురస్రంలో ఉంది. అంటే డాక్టర్లు, ఆటగాళ్ళను సూచిస్తుంది.

∴ 4 అనేది రచయితలు కాని డాక్టర్లైన ఆటగాళ్ళను సూచిస్తుంది.

11. 2 దేనిని సూచిస్తుంది?

సమాధానం:

2 త్రిభుజంలో లేదు కాబట్టి డాక్టర్లు కారు.

2 వృత్తంలో, దీర్ఘచతురస్రంలో ఉంది. అంటే రచయితలను, ఆటగాళ్లను సూచిస్తుంది.

∴ 2 అనేది డాక్టర్లు కాని రచయితలైన ఆటగాళ్ళను సూచిస్తుంది.